# రైతులకు పంట నష్టపరిహారం చెల్లిస్తాం

## జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

**గంపలగూడెం, మార్చి 21, ప్రభాతవార్త:** అకాల వర్షాలు, ఈదురు గాలులు కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, జరిగిన నష్టానికి ప్రభుత్వం పంటనష్ట పరిహారం చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ గంపలగూడెం మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. గంపలగూడెం మండలంలోని తునికిపాడులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. దాదాపు 116 హెక్టార్లలో ఈ పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనావేసినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు. అనంతరం మేడూరులో ఎనీటైమ్ మనీ (ఏటీఎం) విధానంలో పండిస్తున్న పంటలను పరిశీలించారు. రైతులకు ఏడాదిపాటు ఆదాయం వచ్చే ఈ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన తెలిపారు. వినగడప వద్ద కట్లేరుపై భారీ వరదలకు కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. కట్లేరు వాగుపై హై



లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని కలెక్టర్ జి లక్ష్మీ శ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్, జిల్లా ఉద్యాన అధికారి పి బాలాజీ కుమార్, గంపలగూడెం వ్యవసాయ అధికారి వీ హరీష్ కుమార్, రైతు సమాఖ్యల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించిన సిఐ వాసవి

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 21,ప్రభాతవార్త :** మైనరు బాలికను వేధించడం,ప్రేమ పేరుతో వెంటపడటం,ప్రేమ,పెళ్ళి ఇతర లైంగిక చ్యలకు పాల్పడటం చేస్తే ఫోక్సో చట్టం ప్రకారం నిందితులవుతారని మహిళా పోలీస్ స్టేషన్ ఏసిపి దైవ ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం మహిళా చట్టాలు,ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకి పెరిగిపోతున్న ఫోక్సో కేసులు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాఏయని,ఈ క్రమంలో ఫోక్సో కేసులతో విద్యార్థులతో ఆటు అవగాహన లేని డైలీ లేబర్,షాప్స్ లో పనిచేసుకునే వ్యక్తులు,ఆటో డ్రైవర్లు,బిల్డింగ్ వర్కర్లు,ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యి నిందితులు కాబడుతున్నారనిదీనిపై అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతో సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపి కెజివి సరిత పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ ఏసిపి దైవ ప్రసాద్,సిఐ కె.వాసవి,టు ట్రాఫిక్ సిఐ సత్య రమేష్ల అధ్వర్యంలో వారి వారి సిబ్బందితో కలిసి పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి ఆటో డ్రైవర్లకు,ప్రయాణీకులకు ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ




సందర్భంగా ఏసిపి దైవప్రసాద్ మాట్లాడుతూ చట్టంపై అవగాహన లేకపోవడం వల్ల,మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల,వామోహంతో మైనర్ బాలికలతో ప్రేమ పేరుతో వెంటపడడం,వేధించడం,ప్రేమ,పెళ్ళి,లైంగిక చర్యలకు పాల్పడటం చేస్తున్నందున 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్షలు,జీవిత ఖైదు వరకు శిక్షల బారిన పడుతున్నారన్నారు.మహిళా సిఐ వాసవి మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండని మైనరు బాలికల వెంట ప్రేమ పేరుతో వెంట పడటం,వేధించడం ప్రేమ,పెళ్ళి,ఇతర లైంగిక చర్యలకు పాల్పడటం, వారి సమ్మతితో చేసినప్పటికే ఫోక్సో చట్టం ప్రకారం నిందితులవు తారన్నారు. నిందితులకు 20 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్షలు,జీవతఖైదు వంటి కఠిన శిక్షలు పడతాయని,అటువంటి చర్యలకు పాల్పడవద్దని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మండల యునైటెడ్ పాస్టర్స్ పెలోషిప్ సర్వసభ్య సమావేశం

**కంచికచర్ల మార్చి 21 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం 21.03.2026 న ఉదయం 10 గంటలకు పాస్టర్ హకుల కల్వరి కృపా ప్రార్ధన మందిరం నందు కొత్తపేటలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. అధ్యక్షులు పి.మోషే దైవ



సందేశం అందిస్తూ దేవునిభయము కలిగి పవిత్రమైన జీవితం జీవిస్తున్న జనులకు ఎల్లప్పుడూ క్షేమమే జరుగుతుందని ఎల్లప్పుడూ దేవుడు తోడై ఉంటాడని బైబిల్ వచనాలు ఆధారంగా బోధించినారు. సెక్రెటరీ కె. భాగ్య రావు మాట్లాడుతూ ఫెలోషిప్‌లో ఉన్న ప్రతి దైవ సేవకునికి దేవుని సన్నిది తోడుగా ఉంటదని ఫెలోషిప్ సహకారము తప్పకుండా అందించబడుతుందని తెలియజేశారు. ట్రెజరర్ హిజ్కియా రాజు మాట్లాడుతూ ఫెలోషిప్‌లో సేవకులకు నూతనంగా చేర్చబడుతున్న వారికి అందరికీ ప్రేమ సహకారము వారికి అందిస్తూ ఎల్లవేళలా ఫెలోషిప్ తోడుగా ఉంటదని తెలియజేసినారు. పాలు పొంపులు పొందిన పెద్దలు నాయకులు ఇమ్మానుయేల్ కృపారావు హకుల విజయ్ విల్సన్ యేసుబాబు పాల్ విజయ్ ఇంకా మండలంలో ఉన్న దైవసేవకులు దైవ సేవకురాండ్రు ఈ సహవాసంలో పాల్గొన్నారు.

# ఫోటోలు దిగేందుకు గోదావరిలో దిగి అనంతలోకాలకు

**పెనమలూరు/ఉయ్యూరు మార్చి21,ప్రభాతవార్త :** పెనమలూరు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తు మరణించడం చేతికొచ్చిన కొడుకులు మృత్యుఒడిలోకి వెళ్ళడం తల్లిదండ్రులకు తీరని లోటని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ ఆవేదన చెందారు.భద్రాచలం వద్ద



గోదావరినది ప్రమాదంలో మృతిచెందిన ఇరు కుటుంబాల తల్లిదండ్రులకు శనివారం పెనమలూరు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ వైవీబి రాజేంద్రప్రసాద్ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.ఉయ్యూరు పట్టణానికి చెందిన తెదేపా సీనియర్‌నేత పెన్నేరు సాంబయ్య కుమార్తె తనయుడు అమరావతి ఎస్ఆర్ఎం కాలేజీలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతూ స్నేహితుల కోరిక మేరకు ఉయ్యూరులో ఒకే అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే దగ్గుపాటి ఫణీంద్ర కుమారుడుని తీసుకొని మొత్తం 7గురు స్నేహితులు భద్రాచలం రాములవారి ఆలయంలో పూజలు నిర్వహించి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఎటపాక ప్రాంతంలో నదీస్నానానికి వెళ్ళిన 7గురు స్నేహితులలో 5గురు ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకుపోయి మరణించడంతో 4గురు మృతదేహాలు లభ్యమయ్యాయని ఒకరు ఇంకా దొరకలేదని వారిలో ఇద్దరు ఉయ్యూరు ప్రాంతం వారు కావడం చూపరులను కలచి వేసిందని తెలిపారు.వారి వివరాలు తెలుపుతూ చారుగుళ్ళ శ్రీకర్‌గుప్తా(21),దగ్గుపాటి నవదీప్(19),పొడిచేటి అభిరామ్(19), పాశం సతీష్‌కుమార్(19),గోకా తేజజ్ఞసాయి(19) లు ఫోటోలు దిగేందుకు నదిలోదిగి తిరిగిరాని లోకాలకు వెళ్ళారని దిగ్భ్రాంతి చెందారు.ఏపీ - తెలంగాణా సరిహద్దులోని కొల్లుగూడెంవద్ద 5గురు విద్యార్థులు గల్లంతయ్యారని తెలిపారు.

# విజయవాడ వార్త

## వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీలు : కమీషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,మార్చి 21,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నన 64 డివిజన్‌లల వీధి కుక్కల సమస్యల నియంత్రణ కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రతి వార్డుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీలో నల్గురు సభ్యులుంటారని, శానిటరీ ఇనస్పెక్టర్ అధ్యక్షతన జంతు ప్రేమికులు,రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,నగర పౌరులతో ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి వార్డులో నలుగురితో కూడిన ఈ కమిటీ వీధి కుక్కల నియంత్రణకు పనిచేస్తుందన్నారు. ఆ వార్డులో వీధి కుక్కలకు సంబంధించి సమస్యలను ఈ కమిటీలు పరిష్కరించేటట్లు చర్యలు తీసుకుంటారన్నారు.నగర ప్రజలు వీధి కుక్కల సంబంధిత ఎటువంటి సమస్యనైనా ఈ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని, ఈ కమిటీ సభ్యులుగా ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

# రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ ప్రశంసలు

## ప్రోత్సాహకంగా రూ.1.55 కోట్ల నిధులు విడుదల

**విజయవాడ, మార్చి 21 (ప్రభాతవార్త) :** గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన రూరల్ ఇన్నొవేషన్స్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్



సెంటర్ (రైజ్) కేంద్రానికి నీతి ఆయోగ్ ప్రశంసలు లభించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు. రైజ్ కేంద్రం నిర్వహణ పట్ల అభినందనలు వ్యక్తం చేసిన నీతి ఆయోగ్ ఈ కేంద్రం నిర్వహణకు చేయూతగా రూ. 1.55 కోట్ల రూపాయల ప్రోత్సాహక నగదును ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష అయిన ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తికి అనుగుణంగా రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ వినూత్న కార్యాచరణ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఏఐ ఆధారిత నైపుణ్య సర్వే, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. నీతి ఆయోగ్ ఇచ్చిన ప్రోత్సాహంతో మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలను అమలు చేస్తామని, మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ వివరించారు. రైజ్ కేంద్రంలో సహాయక కేంద్రం, మహిళల వినూత్న ఆలోచనల అమలుకు బృందం, స్కిల్లింగ్ డెస్క్, ఉద్యోగ కల్పన, బ్యాంకింగ్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని రకాల సేవలు ఒకేచోట అందేలా రైజ్ కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రంలో ఇప్పటికే వెయ్యిమందికి పైగా మహిళలకు ఏఐ, స్పోకెన్ ఇంగ్లిష్, పేపర్ క్రాఫ్ట్, కార్ డ్రైవింగ్, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్, సోలార్ ప్యానెల్ ఫిక్సింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రైజ్ కార్యాచరణను సద్వినియోగం చేసుకొని 300 కుటుంబాలకు పైగా ఇప్పటికే వివిధ యూనిట్లు ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా ఎదిగారన్నారు. రైజ్‌ను సద్వినియోగం చేసుకోవాలనుకునే ఔత్సాహికులు 70753 85588 నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లో ఎటువంటి ఇబ్బందులున్న తన దృష్టికి తీసుకురావాలి : జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 21,ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్‌లో ఎటువంటి ఇబ్బందులున్నా వెంటనే తన దృష్టికి



తీసుకురవాలని జిల్లా కలెక్టర్,కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశా పేర్కొన్నారు.శనివారం ఆయన అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యతను పరిశీలించేంఆదుకు తానే స్వయంగా టోకెన్ తీసుకొని భోజనం చేశారు. శనివారం రాత్రి విద్యాధరపురం అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్ నిర్వహణ,ఆహార నాణ్యత,మౌలిక వసతులు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అక్కడ భోజనం చేయడమే కాకుండా అన్న క్యాంటీన్‌లో ఉన్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్‌ల్లోకి వచ్చే ప్రజలు వారి అభిప్రాయాలను అధికారులకు తెలిపేందుకు అక్కడ క్యూఆర్ కోడ్ ఉందని, దానిని స్కాన్ చేసి ఫోన్ ద్వారా వారి అభిప్రాయం తెలుపవచ్చని తెలిపారు.అన్న క్యాంటీన్‌లో భోజనం చేసే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు.

# ముస్లింల అభివృద్ధి,సేంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే

**కంకిపాడు మార్చి21,ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలు ముగింపు ప్రార్థనల్లో పెనమలూరు నియోజకవర్గ శాశనసభ్యులు బోడేప్రసాద్ తనయులు తెదేపా యువనాయకులు బోడే వెంకట్‌రామ్ పాల్గొన్నారు.ముస్లిం సోదరులందరూ అల్లాహ్‌ను అనుసరించి పేదలకు సహాయం చేయడం భక్తిభావానికి మతసామరస్యతకు ఐక్యతకు ప్రతీక అని ఇదే అసలైన రంజాన్ అని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.శనివారం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో తాడిగడప ఈద్గాలో ముస్లింసోదరులతో కలసి బోడే వెంకటరామ్ నమాజులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు బోడేప్రసాద్,గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో 2ఎకరాల స్థలంలో ఈద్గాప్రార్థనామందిరాన్ని ఏర్పాటుచేసి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బోడేప్రసాద్ రంజాన్ పండుగ కానుకగా ప్రారంభించడం ఇది ముస్లిం సోదరులకు పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ రంజాన్ తోఫా అని తెలిపారు.కూటమి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి,సంక్షేమానికి,కట్టుబడి ఉందని గుర్తుచేసారు.



# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**పెనమలూరు మార్చి21,ప్రభాతవార్త :** ప్రేమ,న్యాయం,సామరస్యం,ఆదరణ,స హాయంల కలయికే రంజాన్ సారాంశమని వైసీపీ మైనార్టీ నాయకులు మహ్మద్ సిద్ధిక్ తెలిపారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పెనమలూరు



నియోజకవర్గంలో గ్రామగ్రామాన ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి కుటుంబం ముస్లిం ప్రార్థనా మందిరాలకు వెళ్ళి నమాజ్‌ను చదివి ప్రత్యేకప్రార్థనల్లో పాల్గొన్నారు. స్వీయనియంత్రణతో నెలరోజుల పాటు కఠిన ఉపవాసదీక్ష ఆచరించి భయభక్తులతో చేసిన ప్రార్థనలు ఫలించాలని ముస్లిం కుటుంబాలకు ఈద్‌ముబారక్ రంజాన్ మాస శుభాకాంక్షలను తెలిపారు. కానూరు సనత్‌నగర్ మస్జీద్ ఎ ముబారక్ ఆహేలే హదీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈదుల్ ఫిత్ర్‌కి నమాజ్ రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో వేలాదిగా పాల్గొని ఒకరినొకరు ఆలింగనంతో శుభాకాంక్షలు తెలుపుకొని పండుగ సంతోషాన్ని ఆస్వాదించా రన్నారు. వీరిలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం విశేషమన్నారు. ఈ సందర్భంగా వైసీపీ మైనార్టీ నాయకులు సిద్దిక్ మాట్లాడుతూ రంజాన్‌మాసంలో ప్రాముఖ్య మైనది జుకాతుల్‌ఫిత్ర్ అని ప్రతి ముస్లిం కుటుంబం తమ శక్తికితగ్గట్టు పేదలకు దానం చేయడం సాంప్రదాయం అని తెలిపారు. దీనిభావం చాలా లోతైనదని సమాజం లో ఎవరూ ఆకలితో ఉండకూడదనే మానవీయ బాధ్యతలను గుర్తుచేస్తుందని తెలిపారు. ఉదయం మసీదులో జరిగే ఈద్‌గాహ్‌లలో చేసే ప్రత్యేక ప్రార్థనలు సోదరుల ఐక్యతను ప్రతిబింబిస్తాయని సూచిం చారు.వేలాదిమంది ఒకే స్థలంలోచేరి ధనిక,పేద,పెద్ద,చిన్న,అనే తేడాలు తారతమ్య భేదాలు లేకుండా ఒకే వరుసలో నిలబడి ప్రార్థనలు చేయడం సమానత్వానికి ప్రతీక అని అనంతరం ఒకరినిఒకరు ఆలింగనం చేసుకొని ఈద్‌ముబారక్ అని శుభాకాంక్షలు తెలుపుకొంటూ పరస్పర ప్రేమను,క్షమా భావాన్ని వ్యక్తపరుచు కొంటారని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిను తనిఖీ చేసిన కలెక్టర్

**విజయవాడ తూర్పు, మార్చి 21 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ శనివారం విజయవాడలోని ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్



సేవలను కూడా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా శనివారం నలంద డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ 31 మంది వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు ఆసుపత్రికి వచ్చిన రోగులకు సేవలు అందించారు. ఆసుపత్రిలోని ఓపీడీ కౌంటర్, క్యాజువాలిటీ వార్డు, ఫార్మసీ, ఎక్స్‌రే, జనరల్ సర్జికల్ ఓపీ, ఆర్థో ఓపీ, న్యూరో వార్డ్, మెయిన్ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్యసేవ తదితర ప్రాంతాల్లో టైం బ్యాంక్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా సేవలు అందించగా కలెక్టర్ లక్ష్మీశ సంతృప్తి వ్యక్తం చేశారు. యూత్ టైం బ్యాంక్ మొబైల్ యాప్‌ను పరిశీలించి వాలంటీర్, రోగి వివరాలు టైం బ్యాంకులో నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో భాగ స్వాములు అయిన వాలంటీర్లను కలెక్టర్ లక్ష్మీశ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్, సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, నలంద కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కనకరాజు, ఆసుపత్రి అధికారులు, వాసవ్య మహిళా

# షాదీఖానా అభివృద్ధికి 18.69 లక్షలు ఎంపీ ల్యాడ్స్ నిధులు

**తిరువూరు, మార్చి 21, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరులో షాదీఖానా అభివృద్ధి నిమిత్తం ఎంపీ ల్యాడ్స్ నుండి 18.69 లక్షలు నిధులు



మంజూరయ్యాయని దీనికి సహకరించిన ఎంపి కేశినేని (శివనాథ్) చిన్నికి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తిరువూరు నియోజకవర్గంలో భక్తి ప్రపత్తులతో ఘనంగా రంజాన్

**ఎ కొండూరు, మార్చి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ముస్లీం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తిరువూలరు ఎ చూపిస్తుందని మనుష్యుల మధ్య పరస్పర ప్రేమాభిమానాలు కనికరం సహానుభూతి ఉపకారం సోదరభావం వంటి సద్గుణాలను పెంపొందిస్తుందని తిరువూరు జామియా మస్జీద్ మతగురువు మొహమ్మద్ లియాఖాత్ హుస్సేన్ రజ్వీ తెలిపారు. ఈ సామూహిక ప్రార్ధనల్లో లోక కళ్యాణం కోసం ప్రార్ధించారు.



కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ఈద్గాల వద్ద మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఈద్ నమాజ్‌ను విశ్వాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ దివ్యఖురాన్ గ్రంథం ఆవిష్కరించిన రంజాన్ మాసం మనుషులకు రుజుమార్గాన్ని బోధిస్తుందని సత్యాసత్యాలను వేరుచేసి మానవాళికి వచ్చే ముప్పులను తప్పించమని అల్లాకు దువా (వేడుకోలు) చేశారు. ఈద్ నమాజ్ ముందు ఫిత్రాదానం జకాత్ నిర్వహించారు. ముస్లీం సోదరులు హిందూ క్రైస్తవ సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లో గ్యాస్‌కోసం వేదిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు

## - బ్లాక్‌లో గ్యాస్ రూ.2వేలు.. పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, మార్చి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఒక పక్క గ్యాస్ కొరతలేదని ప్రకటిస్తుండగా తిరువూరు, మైలవరం గ్యాస్ కంపెనీల డిస్ట్రిబ్యూటర్లు వినియోగదారులు ఆన్‌లైన్‌లో బుక్ చేసినా వారం రోజులు గడుస్తున్నా సిలెండర్‌లు సరఫరా చేసే వాహనదారులు బ్లాక్‌లో రూ.2వేలకు హోటళ్ళు బేకరీలు పౌల్ట్రీ ఫారాలు, చికెన్ సెంటర్లకు అక్రమంగా విక్రయిస్తూ గృహ వినియోగదారులకు సిలెండర్‌ల కొరత ఉందని బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ ఎన్‌టిఆర్ జిల్లాలో తిరువూరు మైలవరం ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం గ్యాస్ సబ్ పాయింట్‌ల వారు కూడా కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్‌లో విక్రయిస్తున్నారని ఈ తిరువూరు మైలవరం నియోజకరవర్గాల్లో బ్లాక్ మార్కెట్ నడుస్తున్నా మండలాల తహసిల్దార్లఉ గాని పిడిఎస్ అధికారులు గాని విజిలెన్స్ అధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, అధికారుల తీరు ఈ పోటీలో మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని పలువురు గృహ వినియోగదారులు ఆరోపించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో హోటళ్లల్లో గృహ సిలెండర్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. కాని గృహ వినియోగదారులకు సిలెండర్ సరఫరా లేదు. ఇకనైనా ఈ మైలవరం తిరువూరు డిస్ట్రిబ్యూటర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుని ఆదుకోవాలని గృహ వినియోగదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## రెడ్డి పేరంటాల అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన సొంత గ్రామమైన సాతులూరులో జరుగుతున్న శ్రీ రెడ్డి పేరంటాలమ్మ తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని సందడి చేశారు. పండుగ వాతావరణం నెలకొన్న



గ్రామంలో ఎమ్మెల్యే రాకతో గ్రామస్తుల్లో ఉత్సాహం రెట్టింపైంది. గ్రామస్తుల సాదర ఆహ్వానం మేరకు తన కుటుంబ సమేతంగా విచ్చేసి ఎమ్మెల్యే అరవిందబాబు శ్రీ రెడ్డి పేరంటాలమ్మ దేవాలయాన్ని దర్శించుకున్నారు. శాసనసభ్యులు అరవింద బాబు ధర్మపత్ని అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు సాతులూరులోని తన నివాసానికి వెళ్లారు. అక్కడ పదవులకు అతీతంగా, ఒక ఇంటి బిడ్డలా గ్రామస్తులతో మమేకమయ్యారు. తన ఇంటి పరిసరాల్లోని వారితో, పాత మిత్రులతో ఎంతో ఓపికగా ముచ్చటించారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆయనలోని నిరాడంబరతకు ప్రజల పట్ల ఉన్న మక్కువకు నిదర్శనంగా నిలిచింది. ఒక ఎమ్మెల్యే హోదాలో ఉన్నప్పటికీ, తన మూలాలను మర్చిపోకుండా గ్రామస్తులతో కలిసి సమయం గడపడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ సాతులూరు తిరునాళ్ల ఈ ప్రాంత ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక అని కొనియాడారు. "సొంత ఊరిలో, ఆత్మీయుల మధ్య పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను, పోలీసు శాఖను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని తిరునాళ్ల శోభను వీక్షించారు.

## ప్రేమ,సోదరభావం,శాంతికి చిహ్నమే రంజాన్

**గురజాల, మార్చి 21 ప్రభాతవార్త :** ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పండుగ అని ముస్లిం పెద్దలు అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పట్టణ, మండల పరిధిలో ముస్లింలు శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని లక్ష్మీటాకీస్ సెంటర్లో గల ఈద్గాకు అధిక సంఖ్యలో ముస్లింలు చేరుకొని నమాజ్ చదివి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాహ్ కృపతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 21 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన పవిత్ర ప్రార్థనలలో పాల్గొని, ఎమ్మెల్యే రంజాన్ సందేశాన్ని అందించారు. ముందుగా నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా, ప్రజాక్షేమం, సంక్షేమం ముందుగా సాగాలని ముస్లిం సోదరులతో కలిసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



**రంజాన్ పండుగ నాటి హామీలను నెరవేర్చాను**

గత ఏడాది రంజాన్ పర్వదినం రోజు ఇదే ఈద్గాలో మతపెద్దల వినతుల మేరకు వేలాది మంది ముస్లిం సోదరుల ముందు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చానని ఎమ్మెల్యే జూలకంటి ధీమా వ్యక్తం చేశారు. అందులో ప్రధానంగా జనాజ వాహనాన్ని అందించానన్నారు. అలానే రెహమానియా మసీదు వీధికి నూతనంగా సీసీ రోడ్డు నిర్మించామన్నారు. అంతేకాక రంజాన్ మాసం నెల రోజులు పట్టణంలో ఉన్న 14 మసీదులకు విద్యుత్తు బిల్లులను పూర్తిగా తానే చెల్లించానని చెప్పారు. ఇమామ్‌లకు, మౌజాన్లకు నూతన వస్త్రాలు అందించి గౌరవించామన్నారు. అలానే అజాద్‌నగర్, వినాయకుని గుట్టలో ముస్లింలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తిచేసి, అందుబాటులోకి తస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్ల మీద చిరువ్యాపారం చేసుకునే వారికి, మెకానిక్ షాపుల వారికి మున్సిపల్ క్వారీ పక్కన మున్సిపాలిటీతో సంప్రదించి, స్థలం కేటాయిస్తానని మాటిచ్చారు. అంతేకాక, నూర్‌బాషా సంఘం వారు కమిటీ హాలు కావాలని అడిగిన వెంటనే వారికి 12 సెంట్ల స్థలం కేటాయించామన్నారు. ఇవన్నీ అల్లా ఇచ్చిన శక్తితో ముస్లింలకు తనవంతు తోడ్పాటును అందించానన్నారు.

**జూలకంటి కుటుంబంతో ముస్లింల బంధం విడదీయరానిది!**

ముస్లింలతో జూలకంటి కుటుంబానికి ఉన్న బంధం విడదీయరానిదని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. ఎల్లప్పుడూ ముస్లింల ఔన్నత్యానికి, అభ్యున్నతికి తన కుటుంబం కట్టుబడి ఉంటుందని గుర్తు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం పార్టీలో ముస్లింలను మూడుసార్లు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్లుగా ఎంపిక చేయగా, తన తల్లి మాజీ ఎమ్మెల్యే జూలకంటి దుర్గాంబ హయాంలో మొదటిసారిగా ముస్లిం ఛైర్మన్‌గా ఎన్నికయ్యారని చెప్పడానికి తాను గర్వపడుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.



ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. నూతన తెలుగు సంవత్సరాది కానుక భారీగా ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిందన్నారు.

**శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు**

జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిం. నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందన్నారు.

పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు.

**పారదర్శకతకు పెద్దపీట:**

నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించింది. అభ్యర్థులు ఎటువంటి గందరగోళం లేకుండా తమ ప్రిపరేషన్ ను ప్రణాళికాబద్ధంగా కొనసాగించే వీలు కలుగుతుందన్నారు. జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదని, అది నిరుద్యోగులకు ఇచ్చే ఒక భరోసా " అనే సదుద్దేశ్యంతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించడం జరిగిందన్నారు.

## రాష్ట్ర యువత లక్ష్యసాధన కోసం శ్రమిస్తున్న అభినవ వివేకానందుడు లోకేశ్ : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర యువత జీవితాల్ని గొప్పగా సంస్కరించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న నాయకుడు మంత్రి లోకేశ్ అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



అనాననరు. ఆంధ్రా యువతకు దొరికిన అభినవ వివేకానందుడు లోకేశ్ అని ఆయన పేర్కొన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, వివేకానందుడి స్ఫూర్తితో.. విజనరీ నాయకుడు.. తన తండ్రి.. ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లో ఏపీని జాబ్ క్రియేట్ స్టేట్ గా మార్చేందుకు మంత్రి లోకేశ్ తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు.ఆ దిశగా ఇప్పటికే ప్రభుత్వం నుంచి 6 లక్షల ఉద్యోగాలు కల్పించడం ద్వారా నిరుద్యోగ యువత ఆశలను లోకేశ్ నిజం చేశారన్నారు. తెలుగు సంవత్సరాది నాడు... 10,060 ఉద్యోగాల భర్తీతో కూడిన జాబ్ క్యాలెండర్ ప్రకటించడం ద్వారా లోకేశ్.. నిరుద్యోగ యువత బంగారు భవితకు బలమైన పునాది వేశారని అన్నారు. ఉద్యోగాల కల్పన.. నైపుణ్యాభివృద్ధి శిక్షణపై దృష్టి పెట్టిన ఏకైక నాయకుడు లోకేష్ అని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణతో పరిమితం కాకుండా.. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడిదారుడిని అభివృద్ధిలో భాగస్వామిని చేస్తున్నారని, దేశ, విదేశీ పెట్టుబడులన్నీ గ్రౌండింగ్ అయ్యేలా ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తోన్న లోకేశ్.. మరోపక్క ఏపీ యువత శక్తిసామర్థ్యాల్ని దేశప్రగతికి వినియోగించుందుకు సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై దృష్టి పెట్టారని, విద్యార్థి దశలోనే కాలానుగుణంగా మార్పులు చెందే పరిజ్ఞానంపై చిన్నారులకు అవగాహన కల్పించే చర్యలకు లోకేశ్ ఇప్పటికే శ్రీకారం చుట్టారన్నారు.గతంలో జగన్ యువతను మాదకద్రవ్యాలకు బానిసల్ని చేసి రాష్ట్రాభివృద్ధిని విస్మరిస్తే.. నేడు మంత్రి లోకేశ్ ఉద్యోగాలు...ఉపాధికి బానిసల్ని చేసి, యువశక్తితో అద్భుతాలు చేయొచ్చని నిరూపిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 20లక్షల ఉద్యోగాల కల్పననే లక్ష్య సాధన కోసం మంత్రి లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి వెల్లడించారు.

## వినుకొండలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

### -పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మార్చి21,ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీ.వీ మాట్లాడుతూ రంజాన్ వేడుకల్లో పాల్గొనం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. తన గెలుపులో ముస్లిం



సోదరుల పాత్ర ఎంతో ఉందని రుణపడి ఉంటానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇమాములు,మౌజములకు రూ.45 కోట్ల రూపాయలు మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. వినుకొండలో ఈద్గా నిర్మాణం పూర్తి చేయడానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ఏడాది రూ 45 లక్షలతో ఈద్గా ప్రహరీ నిర్మాణం చేపట్టడం జరిగిందని రానున్న ఏడాదిలో మరో రూ.25 లక్షలుతో ఈద్గా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈద్గా నిర్మాణానికి ఎంత ఖర్చు అయినా అందులో సగం తన సొంత డబ్బులతో ఈద్గా నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**యడ్లపాడు, మార్చి 21, ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని ముస్లిం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెలరోజులు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు ఆదివారంతో విరమించగా, షవ్వాల్ నెల ప్రారంభం రోజైన శనివారం ఉదయం పండుగ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో ఈద్ నమాజ్ నిర్వహించగా, మత గురువులు రంజాన్ విశిష్టతను వివరించారు. ఉపవాస దీక్షలు జీవితానికి ఓ శిక్షణగా మారాలని, మానవత్వం, సేవాభావంతో నడుచుకోవాలని మతపెద్దలు బయాన్ చేశారు. నమాజ్ అనంతరం పశ్చిమాసియాలో జరుగుతున్న భీకర యుద్ధం



నిర్వహించుకున్నారు. ముస్లిం యువకులు, పెద్దలు, పిల్లలు కొత్త దుస్తులు ధరించి ఈద్గా, మసీదులకు చేరుకున్నారు. ఈద్గాలు, మసీదుల, ముస్లిం వాడలు పండుగ వాతావరణంతో కళకళలాడాయి. యడ్లపాడు, బోయపాలెం, కారుచోల గ్రామాల్లో ఈద్గాల వద్ద వంకాయలపాడు, లింగారావుపాలెం, సొలస, కోట, కొండవీడు గ్రామాల్లోని మసీదుల్లో ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ పఠించారు. తిమ్మాపురం, జగ్గాపురం గ్రామాల్లోని ముస్లింలు యడ్లపాడు ఈద్గాకు చేరుకుని పండుగ నమాజ్‌ను చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన షామియానాల్లో ముఫ్తీల నేతృత్వంలో ప్రత్యేక కారణంగా ఎన్నో కుటుంబాలు, ముఖ్యంగా చిన్నారులు ఆహుతి కావడంపై ముస్లింలు ప్రత్యేక దువా చేశారు. మానవ హననం జరిగే ఈ పరిణామాలు సమసిపోవాలని, ప్రపంచానికి శాంతి, సామరస్యాన్ని, మానవాళి సంక్షేమాన్ని అల్లాహ్ ప్రసాదించాలని కన్నీళ్లతో ప్రార్థించారు. నమాజ్ పూర్తయ్యాకా మతపెద్దలు, ముస్లింలు ఈద్‌ముబారక్(పండుగ శుభాకాంక్షలు) తెలుపుకుంటూ ఈద్గాల వద్ద పరస్పరం ఆలింగనం తెలుపుకున్నారు. దానధర్మాలు చేస్తూ ఇళ్లకు చేరుకున్నారు. సాయంత్రం ముస్లియేతరులైన మిత్రులను తమ ఇళ్లకు ఆహ్వానించి ఈద్ కాదావత్‌లు ఏర్పాటు చేసుకున్నారు.

## 'ఉన్నం' మృతి టీడీపీకి తీరని లోటు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** తెలుగుదేశం సీనియర్ నాయకులు. కల్యాణ దుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతి విషయం తెలిసి తీవ్ర వేదనకు గురయ్యానని పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. హనుమంతరాయచౌదరి మరణం పార్టీకి, స్థానిక టీడీపీ శ్రేణులకు, అభిమానులకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. హనుమంత రాయ చౌదరి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు. సర్పంచ్ గా మొదలైన ఆయన రాజకీయ జీవితం అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షునిగా, పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా., ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం కొనసాగడం పార్టీకి గర్వకారణమని, టీడీపీ బలోపేతానికి హనుమంతరాయ చౌదరి చేసిన కృషి అనిర్వచనీయమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.



## తెదేపా కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షలు భీమా చెక్కు అందజేత

**ఈపూరు,మార్చి21,ప్రభాతవార్త:** ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముసలయ్య పిండి కుటుంబానికి రూ.5 లక్షల



భీమా చెక్కును శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ,నర్సరావుపేట ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు అందజేశారు. మండలంలోని భద్రుపాలెం గ్రామానికి చెందిన ముసలయ్య పిండి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి భీమా చెక్కును అందించారు. చీఫ్‌విప్ జీ.వి,ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు సీఎం చంద్రబాబునాయుడు,మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని చెప్పారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకరికల్లు మండలంలో రంజాన్ ప్రార్థనలు

**నకరికల్లు, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మండల కేంద్రమైన నకరికల్లు తోపాటు కుంకలగుంట గ్రామంలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. షేక్ సైదా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థన కార్యక్రమంలో షేక్ జాన్ సాహెబ్, ఎస్.ఎం మస్తాన్, షేక్ జి మస్తాన్ వలి షేక్ మీరావాలి తదితరులు పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ప్రపంచవ్యాప్తంగా రంజాన్ పర్వదినం ఎంతో పవిత్రమైంది అతిపెద్ద పండుగ అని పేర్కొన్నారు. అల్లా ఆశీస్సులతో అన్ని కుటుంబాలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ప్రత్యేకంగా ముస్లిం సోదరులతో పాటు మతాలు, కులాలకు అతీతంగా ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రార్థనలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్నేహితులను,బంధువులను ఇళ్ళకు పిలిచి పండుగ వంటలను వడ్డించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని, దానధర్మాలు నిర్వహించారు.



## రేషన్ దుకాణాల్లో కిరోసిన్ పంపిణీ

**కారంపూడి, మార్చి 21 ప్రభాతవార్త:** హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదీన చేరనున్నట్లు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటు న్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్‌ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ

**వినుకొండ,మార్చి21,ప్రభాతవార్త:**

దివ్యాంగులకు చేయూతగా ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



ఆంజనేయులు అన్నారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని 20 మంది దివ్యాంగులకు శివశక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన బ్యాటరీ ట్రై సైకిల్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులకు వారి సహాయకులకు చేకూర్చామన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఏటా ట్రై సైకిళ్ళు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,కూటమి నాయకులు,శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నూతన వస్త్రాలను అందించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**నరసరావుపేట టౌన్,మార్చి 21 ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు చెందిన చిన్నారులకు నూతన లను అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ మాబు అధ్యక్షత వహించారు. ఎంఐఎం నాయకులు మోలాలి, మస్తాన్వలి, రెహమాన్‌కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆకాంక్షించారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో ముస్లిం సోదరులు జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ అని తెలిపారు. ఈ పర్వదినం శాంతి,సహనం, ఓర్పుకు ప్రతీకన్నారు. రంజాన్ పర్వదినం రోజున ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని, భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త తెలిపారు.



## తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క కుమారుని వివాహ వేడుకకు హాజరైన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, నందిని దంపతుల కుమారుడు సూర్య - సాక్షిల వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# తిరువూరులో స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ చైతన్యనగర్‌లో ఏర్పాటుకు సన్నాహాలు : కలెక్టర్ లక్ష్మీశ

**ఎ కొండూరు, మార్చి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని ఎఎంసి యార్డును శనివారం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సందర్శించారు. చైతన్యనగర్ సమీపంలో ఉన్న ఈ మార్కెట్ యార్డు గోడౌన్‌లను కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకుంటూ తిరువూరు నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ భాగం ఒక భారీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (నైపుణ్యాభివృద్ధి కేంద్రం) ప్రారంభించడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ యార్డ్‌లో ప్రస్తుతం ఖాళీ ఉన్న గోదాముల్లో శిక్షణ తరగతులు నిర్వహించడానికి ల్యాబ్‌ల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాముల ప్రస్తుత పరిస్థితి మౌలిక సదుపాయాలను కలెక్టర్ సమీక్షించారు. స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా వివిధ విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించినట్లు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. అనంతరం గంపలగూడెం మండలం వినగడప వద్ద దెబ్బతిన్న నూజివీడు గంపలగూడెం ఆర్‌అండ్‌బి రాష్ట్ర రహదారిపై ఉన్న కట్టలేరు బ్రిడ్జిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ దేవదత్ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు బి.గోపిరాజు, తహసీల్దార్ నడకుడ అరవింద్ అధికారులు అనధికారులు పాల్గొన్నారు.



# రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

**కర్లపాలెం. మార్చి 21. ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. మండల పరిధిలోని కర్లపాలెం గణపవరం నాగరాజు పాలెం పేరలి యాజలి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా కర్లపాలెం దండుబాట లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.



# తాడిగడపలో భారీ చోరీ

**పెనమలూరు మార్చి21,ప్రభాతవార్త :** తాడిగడపలో మేడసాని వారివీథిలో దొంగలు భీభత్సం సృష్టించారు.ఇంట్లో ఎవరూలేని సమయంలో మేడసాని తాతేశ్వరరావు గృహాన్ని లక్ష్యంగా చేసుకొని దుండగులు భారీగా నగదు,బంగారం దోచుకెళ్ళారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శుభకార్యం నిమిత్తం కుటుంబంతో కలసి బెంగుళూరుకు వెళ్ళిన సమయంలో దుండగులు ఇంటి వెనుక కిటికీని కట్ చేసి లోపలికి ప్రవేశించి అల్మారాలు పగులగొట్టి విలువైన ఆభరణాలు,నగదు అపహరించడంతో తాడిగడప గ్రామం ఒక్కసారి ఉలిక్కిపడింది.ఉదయం పనిమనిషి ఇంటికి వచ్చేసరికి వెనుక కిటికీ కట్‌చేసి ఉండటం గమనించి వెంటనే యజమానులకు సమాచారం అందించిందని తెలిపారు.అనంతరం పోలీసులు ఘటనాస్థలికి చేరుకిని దర్యాప్తు ప్రారంభించారు.అదేవీథిలోని మేడసాని రమేష్‌బాబు ఇంటిలో కూడా దుండగులు చోరీకి యత్నించగా వారు మేల్కొనడంతో గోడదూకి పరారయ్యారని తెలిపారు.పారిపోయే క్రమంలో సమీపంలోని తమలపాకు తోటలో గిల్టునగలను పడవేసి పరారయ్యారని గుర్తించారు.ఘటనా స్థలానికి క్లూస్‌టీం చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను సేకరిస్తుందని నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారని పెనమలూరు సిఐ రమణారావు తెలిపారు.



# రేపల్లెలో 23న పిజిఆర్ఎస్ : జిల్లా కలెక్టర్

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రేపల్లెలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ శనివారం ప్రకటించారు.పట్టణంలోని శ్రీ పత్తిపాటి సీతారామయోగిని,శ్రీమతి పాలాటి రాజ్యలక్ష్మి స్మారక కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా కేంద్రంలోని బాపట్ల కలెక్టర్ కార్యాలయానికి అర్జీలు సమర్పించేందుకు ఎవరూ రావద్దని ఆయన పేర్కొన్నారు.రేపల్లె పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని అన్ని సమస్యలపై సమీక్షిస్తామని డాక్టర్ వినోద్‌కుమార్ తెలియజేశారు.ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పిజిఆర్ఎస్‌లో అంద జేసిన అర్జీలు పరిష్కారం కాకపోతే పూర్తి సమాచారం తెసుకునేందుకు 1100 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు.మీకోసం యాప్ గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్‌లో సమస్యలకు సంబంధించిన అర్జీలను నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.



# రూ.7.44 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 21, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల 44 వేల 947 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పంపిణీ చేశారు.కోనేటిపురంకు చెందిన దీవి కృష్ణమాచార్యులుకు రూ.లక్షా 40 వేలు,వి.శివకుమార్‌కు రూ.84,258, మురళీ సునందకుమార్ గౌడ్‌కు రూ.24,850,భట్టిప్రోలుకు చెందిన వై.మురళికృష్ణకు రూ.89,117, పసుపులేటి జయప్రదకు రూ.20,795,వెల్లటూరుకు చెందిన పిన్నమనేని రత్నకుమార్‌కు రూ.30 వేలు,కొక్కిలగడ్డ శిరీషకు రూ.32,028, ఎదపులివర్రుకు చెందిన కె.రామకృష్ణ ప్రసాద్‌కు రూ.లక్షా 52 వేల 189,మల్లిపెద్ది వెంకటసుబ్బారావుకు రూ.20 వేలు,ఓలేరుకు చెందిన ఎన్.రజనీకుమారికి రూ.80,236, వి.లక్ష్మీకుమారికి రూ.20 వేలు,పల్లెకోనకు చెందిన బి.కీర్తనకు రూ.16 వేలు,కె.జస్వంతికకు రూ.21,974,ఐలవరంకు చెందిన పంచుమర్తి దీప్తికి రూ.13,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టి ప్రోలు పిఎసిఎస్ ఛైర్మన్ పరుచూరి రమేష్,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు,నూతక్కి దినకర్‌బాబు,పల్లెకోన మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు,అనగాని ఏడుకొండలు,మాచర్ల నాగరాజు,గుర్రం నాగబాబు పాల్గొన్నారు.




# నిరుపయోగంగా రద్దీ ప్రదేశాల్లో పబ్లిక్ టాయిలెట్స్

**తిరువూరు, మార్చి 21, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణంలో శ్రద్ధ చూపని నగర పంచాయతీ ఉన్న టాయిలెట్స్‌ను కూడా ప్రజలు వినియోగించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రధాన కూడళ్లలో రద్దీ ప్రదేశాల్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని ఏళ్ళ తరబడి పలు సామాజిక సంస్థలు కోరుతున్నా నగర పంచాయతీ పెడ చెవిన పెడుతోంది.బోస్ సెంటర్, పాత బస్ స్టాండ్, ఫ్యాక్టరీ సెంటర్, బైపాస్ సెంటర్‌లలో ఈ టాయిలెట్స్ నిర్మించాల్సి ఉంది. ఇందుకు చర్యలు తీసుకోకపోగా నిర్మాణ జాప్యానికి నగర పంచాయతీ అధికారులు రకరకాల కారణాలు చెబుతున్నారు.ఇదిలా ఉంటే, గతంలో ప్రజా సౌలభ్యం కోసం తిరువూరు ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్‌లో నిర్మించిన మరుగు దొడ్లను ప్రజోపయోగానికి వీలు లేకుండా పదేళ్లుగా నిరుపయోగంగా ఉంచారు. నీటి సదుపాయం కల్పిస్తే ఉపయోగించవచ్చు. బస్టాండ్ వద్ద కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత నగర్ పంచాయతీపై ఉంది.



# భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణం,రూరల్,భట్టిప్రోలు మండలాల్లోని ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో ఈద్గాల వద్దకు చేరిని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం సామూహిక ప్రార్థనలలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఖురాన్ ఆవిర్భావం గురించి ముస్లిం పెద్దలు వివరించారు.అల్లాహ్ ప్రత్యక్ష వాణిగా ఖురాన్‌ను విశ్వసిస్తుంటామని తెలిపారు.భట్టి ప్రోలు, అద్దేపల్లి, వేమవరం, పల్లెకోన,వెల్లటూరు, ఐలవరం,రేవపల్లె, ఓల్డు టౌన్, కైతేపల్లి ఇస్లాంపూర్,ఉయ్యూరువారిపాలెం,బేతపూడి ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు ర్యాలీగా చేరుకుని గురువుల సూచన ప్రకారం ప్రార్థనలు చేసి అల్లాహ్‌ను ఆరాధించారు.ఈద్గాల నుండి ఇంటికి బయల్దేరిన ముస్లిం సోదరులు రహదారి మార్గంలో కనిపించిన పేదలకు దానధర్మాలు చేశారు.



# సిఆర్‌డిఎ కమిషనర్ బదిలీ తగదు

**భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబును బదిలీ చేయడం అన్యాయమని అమరావతి ఉద్యమ నేత,కాపు పొలిటికల్ జెఎసి ఛైర్మన్ వేల్పూరు శ్రీనివాసరావు అన్నారు.శనివారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని నిర్మాణ పనులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న కన్నబాబును 14 నెలల్లోనే బదిలీ చేయడం తగదని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రిలకు లేఖలు పంపినట్లు ఆయన చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బినామీ కంపెనీలు పేరు పొందిన మేఘా,షర్డీసాయి కంపెనీలకు వేల కోట్ల రూపాయల విలువైన బిల్లులు,వందలాది ఎకరాల భూమిని ఇచ్చిన అధికారులను బదిలీ చేయకపోవడం విచారకరమన్నారు.బినామీ కంపెనీలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ విధంగా ఉత్తమ కంపెనీలుగా మారాయని ఆయన ప్రశ్నించారు.అధికారుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దురదృష్టకరమన్నారు.గత ప్రభుత్వంలో జగన్‌కు సన్నిహితులుగా కొనసాగిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.



# గ్యాస్‌కు ధర పెంచితే చర్యలు..!

**బాపట్ల,మార్చి21. ప్రభాతవార్త:** జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎక్కడా కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (డీఎస్ఓ) ఆర్. జమీర్ బాషా తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే ఏజెన్సీలపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**తనిఖీలు ముమ్మరం.. నిల్వలు పుష్కలం**

జిల్లాలోని 27 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రస్తుతం 5,377 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నిల్వలపై నిరంతరం నిఘా ఉంచామని, తహశీల్దార్లు, సీఎస్ డీటీలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సిలిండర్ల బరువు తగ్గినా లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# నిందితులకు శిక్ష పడితేనే బాధితులకు న్యాయం : జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**బాపట్ల, మార్చి 21. ప్రభాతవార్త:** నేరం చేసిన నిందితులకు న్యాయ స్థానాల్లో కఠినమైన శిక్షలు పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం చేకూరుతుందని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలోనూ, కోర్టు కానిస్టేబుళ్లతో ప్రత్యక్షంగానూ ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కోర్టు మానిటరింగ్ వ్యవస్థ పనితీరుపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో కోర్టు వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. కోర్టులు, పోలీస్ స్టేషన్ల మధ్య సమన్వయకర్తలుగా కోర్టు కానిస్టేబుళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా చార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే కేసు నంబర్లు పొందాలన్నారు.సమన్లు, వారెంట్లను సకాలంలో సర్వ్ చేయడంలో జాప్యం జరగకూడదన్నారు.సాక్షులను కోర్టుకు హాజరు పరిచి, వారు ధైర్యంగా వాంగ్మూలం ఇచ్చేలా తర్ఫీదునివ్వాలి .ట్రయల్ వివరాలను సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, మంత్లీ కోర్టు క్యాలెండర్‌ను అనుసరించాలన్నారు .తీవ్రమైన కేసులపై ప్రత్యేక నిఘామర్డర్, రేప్, పోక్సో ఎన్‌డీపీఎస్ వంటి తీవ్రమైన కేసుల్లో ట్రయల్ వేగవంతం అయ్యేలా చూడాలని ఎస్పీ స్పష్టం చేశారు. బెయిల్, రిమాండ్ పిటిషన్ల సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. "కోర్టు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు. అదే సమయంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి తగిన ప్రోత్సాహం ఉంటుంది" అని ఆయన హెచ్చరించారు.స్టేషన్ హౌస్ ఆఫీసర్లుతమ పరిధిలోని కేసుల ట్రయల్ స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు



# ఈనెల 23న ఏట్రవారి పాలెం బ్రహ్మంగారి తిరునాళ్ల

**కర్లపాలెం.మార్చి21,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని ఏట్రవారి పాలెం లో వేయించేసియున్న శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన (తిరునాళ్ల) మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. తిరుణాల రోజు భాగంగా స్వామివారి మొక్కుబడి జండాలకు నగరోత్సవం నిర్వహిస్తారు. ఆలయం వద్ద ఉన్న విద్యుత్ ప్రభల వద్ద కోలాటం భజనలు, కూచిపూడి నృత్యాలు, డాన్స్ బేబీ డాన్స్ లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారి ఆలయం వద్ద బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించాలని గ్రామ పెద్దలు కోరారు



# దొంగ అరెస్టు

## -24 గంటల్లోనే కేసు ఛేదించిన చందోలు పోలీసులు

**పిట్టలవానిపాలెం.మార్చి 21, ప్రభాతవార్త:** సినిమా ఫీల్డ్‌లో బౌన్సర్‌గా పనిచేసి, చెడు వ్యసనాలకు బానిసై పగటిపూట దొంగతనాలకు పాల్పడుతున్న ఓ కిలాడీ దొంగను చందోలు పోలీసులు అరెస్ట్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ఫిర్యాదు అందిన కేవలం 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకోవడంతో పాటు చోరీకి గురైన రూ. 2.45 లక్షల విలువైన బంగారు గొలుసును రికవరీ చేశారు. శనివారం చందోలు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపట్ల డీఎస్పీ జగదీష్ నాయక్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రెడ్డిపాలెం గ్రామంలో ఈనెల 7న పగటిపూట ఈ చోరీ జరిగిం దన్నారు.నిందితుడు బాధితురాలి ఇంటికి వెళ్లి.."మీ అబ్బాయి నాకు డబ్బులు ఇవ్వాలి" అంటూ నమ్మబలికాడు. తన ఫోన్ నుంచి ఫోన్ చేసి "మీ అబ్బాయి మాట్లాడుతున్నాడు" అని బాధితురాలికి ఇచ్చాడు. అది తన కుమారుడే అని నమ్మిన ఆమె, నిందితుడికి రూ. 1400 నగదు ఇచ్చింది. అనంతరం ఆమెను మాటల్లో పెట్టి పాల ప్యాకెట్ల కోసం డైరీ ఫాం వద్దకు పంపాడు. ఆ సమయంలో ఇంట్లోకి చొరబడి బీరువాలోని 21 గ్రాముల బంగారు గొలుసును అపహరించి పరారయ్యాడు.జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించింది. శనివారం ఉదయం ఎన్.హెచ్ 216 రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఆటో దిగి పారిపోతున్న నిందితుడిని ఎస్సై శివకుమార్ తన సిబ్బందితో కలిసి వెంటాడి పట్టుకున్నారన్నారు. నిందితుడిపై గతంలో చెరుకుపల్లిలో కూడా చోరీ కేసు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.21 గ్రాముల బంగారు గొలుసు (విలువ సుమారు రూ. 2.45 లక్షలు). డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐ హరికృష్ణ, ఎస్సై ఎం.వి. శివకుమార్, హెచ్‌సీ శ్రీనివాసరావు, సోమయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నేరం జరిగిన తక్కువ కాలంలోనే నిందితుడిని పట్టుకుని సొత్తు రికవరీ చేసిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.



# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**నిజాంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తి భయం కలిగి ఉండాలని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్యఅన్నారు. శనివారం మండలంలోని బెల్లం కొండవారిపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీహనుమత్ లక్ష్మణ సీతా సమేత కోదండరామస్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి మంత్రి అనగాని సత్యప్రసాద్, సోదరుడు అనగాని శివప్రసాద్‌కు రూ.2లక్షలు విరాళం అందించారన్నారు. నేడు రూ.50వేలు పంపించారని, తాను రూ.20వేలు ఆలయ అభివృద్ధికి అందజేస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి తెదెపా మండల పార్టీ అధ్యక్షుడు తాతా ఏడుకొండలు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, కేసన రామకృష్ణ, సుబ్బారావు, ఆలయ కమిటీ ప్రతినిధి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**నిజాంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా పురవీధులలో ర్యాలీ నిర్వహించుకుంటూ ముస్లింలు ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పేదలకు దాన ధర్మాలు చేశారు. రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసదీక్షలు చేసి రంజాన్ పండుగ రోజు దీక్షలు విరమించారు. మండలంలోని నిజాంపట్నం, కూచినపూడి, బావాజీపాలెం, కొమరవోలు, దర్వేష్‌పాలెం, కోపూరివారిపాలెం అడవులదీవి తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. మత పెద్దలు సందేశాన్ని అందించారు. మండలంలోని అన్ని మసీదులను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.



# నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : పీటా నాగమోహన్ కృష్ణ

నగరం, మార్చి 21, ప్రభాతవార్త: రేపల్లె నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని వైఎస్సార్ సీపీ పార్టీ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ అన్నారు.శనివారం నగరం పార్టీ కార్యాలయంకు విచ్చేసిన తొలుత నగరంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించేదిగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లుక్కా బాపనయ్య, నాయకులు నిజాంపట్నం కోటేశ్వరరావు, దొంతుబోయిన కొండలు రెడ్డి, పాగోలు వెంకటేశ్వరరావు, కే.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధం నియంత్రణకు భారత్ ప్రయత్నించాలి

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** సామ్రాజ్యవాద శక్తులు తమ రక్తదాహాన్ని తీర్చుకోవడానికి యుద్ధోన్మాదానికి పాల్పడుతూ ప్రపంచంలోని ప్రజల జీవితాలతో చెలగాడమాడుతున్నందున తక్షణమే శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నించాలని జనసాహితి అధ్యక్షుడు దివి కుమార్ కోరారు.శనివారం రేపల్లె క్రిడ్జీ ఫ్రీ విద్యాసంస్థలో జరిగిన యుద్ధ వ్యతిరేక ప్రపంచ కవితా దినోత్సవ సమావేశానికి జనసాహితి కన్వీనర్ పి.డి.సోషలిజం అధ్యక్షత వహించారు.ప్రముఖ రచయిత కొత్తపల్లి రవిబాబు రచించిన "నా కులమే నా ఆయుధం" గ్రంధాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దివి కుమార్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని ప్రపంచ సార్వభౌమత్వాన్ని పరిరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి,తేలప్రోలు శ్రీనివాసరావు,వై.నేతాంజనేయ ప్రసాద్,జొన్నలగడ్డ సుబ్బారావు,ఉపాధ్యాయులు,జనసాహితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుత్ లైన్ల మరమ్మతులను దృష్టిలో ఉంచుకుని ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్యామ్ సుధాకర్ శనివారం తెలిపారు.11 కె.వి 5వ ఫీడరు పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున పేటేరు రోడ్డు,ఓల్డుటౌన్ అంకమ్మ చెట్టు ప్రాంతం,పెదమసీదు,30 పడకల ప్రభుత్వ వైద్యశాల ఎదురు రోడ్డు,ఆలీనగర్,ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతం,రైల్వే స్టేషన్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కాలువలో ఈతకు దిగి వ్యక్తి దుర్మరణం

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి21,(ప్రభాతవార్త):** పట్టణంలో రంజాన్ పండుగ నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని సుల్తానాబాద్ కు చెందిన సయ్యద్ మస్తాన్ వలి అనే వ్యక్తి తన స్నేహితుడైన వలితో కలిసి సమీప అంగలకుదురు కాలువలో స్నానానికి దిగి, మునిగిపోయి ఊపిరాడక మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు ఇద్దరు స్నేహితులు ఉదయం నుండి అతిగా మద్యం సేవించి సాయంత్రం కాలువలో దిగారని దీంతో ఊపిరాడక మస్తాన్ వలి కాలువలో మునిగిపోగా, స్థానికులు గమనించి ఒడ్డుకు చేర్చే సమయానికే అతను మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనపై 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్టు సమాచారం.



